www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శుక్రవారం 23, ఆగస్టు 2024 పేజీలు : 3



# భద్రాద్రిలో 'పొదెం'కు అపూర్వ స్వాగతం

- మహిళలు మంగళహారతులు
- పట్టణంలో భారీ ర్యాలీ
- కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు
- పొదెంకు ఘనంగా పౌర సన్మానం
- కాంగ్రెస్ జెండానే పొదెం ఎజెండా
- కార్యకర్తల రుణం తీర్చుకుంటా : పొదెం

2లో..

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్య తల స్వీకరించి తొలిసారిగా భద్రాచలం వచ్చిన ఏఐసీసీ సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్య క్షులు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కి కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం పలికాయి తొలుత బ్రిడ్జి సెంటర్‌కు చేరుకున్న పొదెం కు మంగళ హారతులు పట్టి ఘనంగా స్వాగతించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల భారీ జన సందోహం నడుమ పొదెంను ఓపెన్ టాప్ జీపుపై ఊరేగింపుగా బ్రిడ్జి సెంటర్, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్డు మీదుగా కేకే ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు కాల్చి నాయకులు, కార్యకర్తలు, తమ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేకే ఫంక్షన్ హాల్లో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన పౌర సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణానికి చెందిన ప్రముఖులు 'పొదెం'ను ఘనంగా సన్మానించారు.

## కార్యకర్తల రుణం తీర్చుకుంటా : శ్రీ పొదెం వీరయ్య

సభను ఉద్దేశించి సన్మాన గ్రహీత, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ...పెద్ద ఎత్తున పౌర సన్మానంకు తరలివచ్చి,నా పై అభిమానంతో ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల రుణం తీర్చుకుంటానని అందరినీ కంటికి రెప్పలా కాపాడుతానన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** తల్లాడ స్థానిక మండల కేంద్రంలో బ్యాంకులు , తాసిల్దార్ ఆఫీస్ ముందు రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎటువంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ అప్పు ఉన్న ప్రతి రైతుకు వర్తింపచేయాలని ధర్నా నిర్వహించారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ

మిగతా2 లో..






## క్రైస్తవుల సమస్యలు పరిష్కారానికి

# అసెంబ్లీలో చర్చిస్తా..

- టీసీసీ పదో వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం సంతోషకరం
- తాళ్లపెంటలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్): తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ పదో వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం సంతోషకరమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం ఖమ్మంజిల్లా పెనుబల్లి మండలంలోని తాళ్లపెంట గ్రామంలో టీసిసి పదవ వార్షికోత్సవాన్ని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం. డేవిడ్ సుదర్శనం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్టర్ల సమస్యల పరిష్కారానికి తాను అసెంబ్లీలో చర్చించి మాట్లాడతానని తెలిపారు. ప్రభుత్వం నుండి రావలసిన

మిగతా 3 లో..




# పదేకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

**ములుగు/నూగూరు వెంకటాపురం/అక్షరం న్యూస్:** ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు.భూమి చుట్టూ నిర్మించిన సిమెంటు స్తంభాలను కూల్చి వేశారు.మండల పరిధిలోని పాత మరికాల వెళ్ళు దారిలో వెంకటాపురం(జెడ్) రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్లు16,17 లో ఉన్న పది ఎకరాల ప్రభుత్వ భూమిని పోలీసుల సహా యంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తహశీల్దార్ లక్ష్మీరాజయ్య తన సిబ్బందితో కలిసి ఆక్రమణ దారులు భూమి చుట్టూ నిర్మించిన ఇనుప కంచెను జెసిబి సహా యంతో తొలగించారు.

2లో..

# భద్రాద్రిలో 'పొదెం'కు అపూర్వ స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు గార్ల సహకారంతో అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు.

**వీరన్న అభినందనీయుడు : డాక్టర్ తెల్లం, శాసనసభ్యులు**

తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన భద్రాచలం మాజీ శాసనసభ్యులు శ్రీ పొదెం వీరయ్య కి ప్రస్తుత భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందనలు తెలిపారు. తామిద్దరం సమన్వయంతో పనిచేసి భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని వెల్లడించారు

**పొదెంది కాంగ్రెస్ లో పెద్ద చరిత్ర : శ్రీరామచంద్రనాయక్, వైరా శాసనసభ్యులు**

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పొదెం వీరయ్య ది కాంగ్రెస్ పార్టీలో పెద్ద చరిత్ర అని వైరా శాసనసభ్యులు రామచంద్రనాయక్ వెల్లడించారు. విలువలతో కూడిన ప్రయాణం పొదెంకే దక్కిందన్నారు. భద్రాచలం ప్రాంత ప్రజలు ఎంతో అదృష్టవంతులని కాంగ్రెస్ దిగ్గజాలు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ తదితరులు ప్రాంతంలో సంచరించిన విషయాన్ని గుర్తు చేశారు. పొదెం, డాక్టర్ తెల్లంలకు ఇద్దరికీ కూడా, ప్రభుత్వ పెద్దలతో మంచి సంబంధాలు ఉన్నాయని ఈ ప్రాంత అభివృద్ధి సమన్వయంతో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిడిపి నాయకులు, పట్టణ ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, గిరిజన,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



చేస్తామని గత ప్రభుత్వం మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో రైతు రుణమాఫీ ఉందని రైతులు కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపించారని అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న నిబంధనల పేరుతో తగ్గించే ప్రయత్నం చేస్తుందని అలాంటి ప్రయత్నాలు మానుకొని అప్పు ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీని అమలుచేసి ఎన్నికల వాగ్దానం నిలబెట్టుకోవాలని అన్నారు లేని పక్షంలో ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం మాదిరి రైతులు ఆగ్రహానికి గురికాక తప్పదని రైతులందరినీ సమీకరించి చివరి రైతు వరకు రుణమాఫీ వచ్చేవరకు రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అయినాల రామలింగేశ్వరరావు నల్లమోతు మోహన్ రావు కళ్యాణపు కృష్ణయ్య పులి కృష్ణయ్య, పులి వెంకట నరసయ్య అనుమలు కృష్ణయ్య, రాజబోయిన సైదులు, గుంటుపల్లి వెంకటయ్య, షేక్ నన్నేసాహెబ్, షేక్ మస్తాన్, కట్ట దరగయ్య, కూచిపూడి రమేష్, ఐలూరు సత్యనారాయణ రెడ్డి, పేరసాని వెంకటయ్య, పెరసాని రాజేశ్వరరావు, కుప్పాల నాగేశ్వరరావు, మేడి నాగేశ్వరరావు, షేక్ పాషా, కటికి శ్రీనివాసరావు, షేక్ మైబల్లి పాల్గొన్నారు.

## పదేకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి చెందిన భూమిగా గుర్తిస్తూ ఆక్రమించిన వారు శిక్షార్హులని బోర్డును ఏర్పాటు చేసారు.అనంతరం తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపడతామన్నారు.ప్రభుత్వ భూముల రక్షణకు రెవిన్యూ అధికారులు తీసుకుంటున్న చర్యలపై మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. డిప్యూటీ తహశీల్దార్ మహేందర్,గిర్దావర్ మల్లయ్య,సర్వేయర్ వీరస్వామి,హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ అందజేయాలి

**మెదక్, బ్యూరో, హత్నూర, ఆగస్టు, 22( అక్షరం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలో హత్నూర తహసిల్దార్ కార్యాలయం దగ్గర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు ధర్నా నిర్వహించి మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందజేయాలి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ వెంటనే షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేసి రైతులకు అందజేయాలి డిమాండ్ చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు మాజీ వైస్ ఎంపీపీ పండుగ రవికుమార్ ఎంపీటీసీలు కుంట మీది వీరేశ మాజీ సర్పంచులు మాయిని శ్రీకాంత్ వీరేశం గౌడ్ భాస్కర్ గౌడ్ సుధాకర్ వీరేశం, సురేష్ గౌడ్ కృష్ణ గౌడ్ అజ్జు మేరాజ్ పిఏసిఎస్ డైరెక్టర్ లు గుండా రాములు, మల్లేశం నీరుడి యాదగిరి, చెక్క రాజు మండల పార్టీ నాయకులు, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలి





**- వైరాలో బిఆర్ఎస్ నాయకులు నిరసన..**

**ఖమ్మం వైరా ఆగస్టు 22 (అక్షరంన్యూస్):** తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు యావత్తు తెలంగాణ రాష్ట్ర పార్టీ రైతుల పక్షాన రెండు లక్షల రుణమాఫీ కై ధర్నా నిర్వహించారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎలాగైనా గెలవాలని కాంక్షతో అనేక అబద్ధాలు, ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇస్తూ.. దానిలో భాగంగా తెలంగాణలోని ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి గెలిచిన మరుక్షణమే అనేక హామీలు తుంగలో తొక్కి రైతులను మోసగించడం జరిగింది. 31 వేల కోట్ల గాను కేవలం 17 వేల కోట్లు మాఫీ చేసి చేతులు దులుపుకొని మొత్తం మాఫీ చేసామని సంకల గుద్దుకోవడం జరుగుతుంది దీనిని కేసీఆర్ ,కేటీఆర్ , హరీష్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల నియోజకవర్గ కేంద్రాలలో రైతు పక్షాన ఎటువంటి షరతులు లేకుండా వెంటనే ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని వైరా పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వైరా తాసిల్దారి కార్యాలయంలో రైతుల పక్షాన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దిశా జిల్లా కమిటీ నాయకులు కట్టా కృష్ణార్జునరావ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లపాటి సీతారాములు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల మహమ్మద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, పట్టణ నాయకులు మాదినేని ప్రసాద్ ,ఎద్దునూరి శ్రీనివాసరావు, మోటపోతులు సురేష్, గోపాలరావు, తాటిపూడి మాజీ సర్పంచ్ భద్రయ్య,వేముల రవి, వెంకటేశ్వర్లు ,ఊరుకొండ బోసు, నాగేశ్వరరావు, వెంకన్న, రవి, సంజీవరావు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కుర్నవల్లిలో మహిళా సంఘం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో

# కొవ్వొత్తులతో నిరసన



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 22 (అక్షరంన్యూస్):** కోల్కత్తాలో మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచారం హత్య కు నిరసనగా కుర్నవల్లిలో మహిళా సంఘం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని బిజెపి పాలనలో మరింత ఎక్కువైందని మహిళలకు రాత్రి వేళలో డ్యూటీ లేకుండా నిబంధన ఉన్న రక్షణ కల్పించకుండా నిందితులకు రక్షణ కల్పించే విధంగా అక్కడ ప్రభుత్వం ఉందని ఘటన జరిగి నేటికీ 12 రోజులైనా ఇంతవరకు నిందితులపై చర్యలు లేవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నాయని మహిళలందరూ పోరాటాల ద్వారానే హక్కులు సంపాదించుకోవాలని అన్నారు. చట్టసభల్లో తమ ప్రాతినిధ్యం పెంచుకోవాలని చట్టసభల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు అత్యధికులు నేరచరిత్ర ఉన్నవారే ఉండటంవల్ల నిందితులు యదేచ్ఛగా బయట తిరుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు లావణ్య ప్రసన్న యామిని తులసి నాగలక్ష్మి ఐద్వా నాయకులు వాణిశ్రీ పద్మ శేషమ్మ సావిత్రి రాజ్యలక్ష్మి అఖిల శ్రీనిధి చైతన్య నవ్య అంజలి నాగమ్మ సరిత రజిని రామకోటమ్మ ఐలూరి రామిరెడ్డి ఐలూరి కోటిరెడ్డి జి రామిరెడ్డి అవినాష్ రెడ్డి కట్టా దరగయ్య ఐలూరి లక్ష్మారెడ్డి ఐలూరి ముత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో చర్చిస్తా..



**(మొదటి పేజీ తరువాయి)**

సౌకర్యాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. తొలుత ఎమ్మెల్యేకు పాస్టర్ల సమస్యలు పరిష్కరించాలని సుదర్శనం ఆమెకు క్షుణ్ణంగా వివరించారు. స్మశాన వాటికలు, కళ్యాణ మండపాలు తదితర సౌకర్యాలతో పాటు క్రిస్టియన్లపై దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అనంతరం టిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆయన కుమారుడు ఎం. కిరణ్ కుమార్ ని ఎన్నుకున్నారు. అదేవిధంగా పలువురు రాష్ట్ర, జిల్లా, మండల కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ దేవ మందిరం, నాలుగు జిల్లాల నుండి వచ్చిన పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

